



కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
బుధవారం 19 ఫిబ్రవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# మిర్చి ధరపై 'కన్నెర్ర'



- క్వింటాల్ రూ.25వేలకు కొనాలని డిమాండ్
- ఖమ్మం మార్కెట్‌లో సిపిఎం, ఏఐకేఎస్, తెలంగాణ రైతుసంఘం మహాధర్నా
- ఆహారపంటగా గుర్తించి.. మద్దతు ధరల జాబితాలో చేర్చాలి
- ధరల స్థిరీకరణ కోసం ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి..
- పంటలు, ఎరువులు, పురుగు మందులపై జీఎస్టీ రద్దుకు డిమాండ్
- ప్రధాని మోడీకి వ్యవసాయ రంగం గురించి పట్టదు..
- రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర, జిల్లాలో ముగ్గురు మంత్రులుండి ఏమి ఉపయోగం?
- తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని, రాష్ట్ర నాయకులు నున్నా

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం మిర్చి ధరలపై సీపీఐ(ఎం) కన్నెర్ర చేసింది. క్వింటాల్ మిర్చికి రూ. 25వేల మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, ఏఐకేఎస్, తెలంగాణ రైతుసంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిగతా 2లో..




## మహిళా మార్ట్ ప్రత్యేకత చాటాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- సుస్థిర జీవనోపాధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలి
- సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

5



## మిర్చిబోర్డు ఏర్పాటు చేయాలి

- నాఫెడ్ ద్వారా క్వింటా రూ.25 వేలు చొప్పున మిర్చికొనుగోలుచేయాలి
- బాగం హేమంతరావు
- ధర తగ్గింపుకు పాలకులదే బాధ్యత
- రైతు సంఘం, సి.పి.ఐ ఆధ్వర్యంలో మిర్చిమార్కెట్లో ఆందోళన

5





## నగరం నడిబొడ్డున అనుమతి లేని హాస్పిటల్

- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న డిఎంహెచ్ఓ, డిప్యూటీ డీఎంహెచ్ఓ
- అనుమతి లేకుండా హాస్పిటల్ నిర్వహణ
- అధికారులు దాడితో విషయం గుట్టు రట్టు
- అధికారుల రాకతో తప్పించుకున్న వైద్యుడు
- హాస్పిటల్‌ను సీజ్ చేసిన అధికారులు

5



## సీపీఎంలోకి భారీ చేరికలు...

- కార్పొరేషన్ ఎన్నికలే టార్గెట్ - నున్నా, శ్రీకాంత్, విక్రమ్

3

## నూతన వధూవరులు ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి**

సింగరేణి మండలం మైనారిటీ సెల్ అధ్యక్షుడు సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ తాజుద్దీన్ కుమారుడు షేక్ తౌహీద్ వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులు ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ కార్యక్రమంలో వారితో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కుమారుడు మాలోత్ విఘ్నేష్ నాయక్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మద్దినేని రమేష్, పగడాల మంజుల, రాంమూర్తి నాయక్, దుగ్గినేని శ్రీనివాసరావు, గోపాల్ నాయక్, బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, కారేపల్లి సింగరేణి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మెదరీ వీరప్రతప్(టోనీ), కారేపల్లి సింగరేణి మండలం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కడియాల సుధాకర్, ఉమాశంకర్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దరావత్ శంకర్ నాయక్, షేక్ అనీఫ్, షేక్ మజీద్ పాషా, అదెర్ల రాములు, మెదరీ రాజా, గుగులోత్ హర్ష నాయక్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర గోపి, తేజవత్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తిరపయ్యకు తోట రామారావు నివాళులు





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

స్థానిక 47 డివిజన్ బొక్కలగడ్డ ప్రాంత నివాసితుడైన వల్లమల్ల తిరుపయ్య అనారోగ్యంతో మృతి చెందటంతో 48వ డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. రోజువారి కూలీతో భార్య, ఇద్దరు పిల్లలతో జీవనాన్ని సాగిస్తూన్న తిరుపయ్య మృతి చెందటంతో ఆ కుటుంబంలో అలుముకున్న విషాదఛాయలు! పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబాన్ని తోట రామారావు ఓదారుస్తూ, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మానవ దృక్పథంతో ఆ కుటుంబానికి దహన సంస్కార నిమిత్తం ఐదువేల రూపాయల అందించడం జరిగింది. ఈ విషాదకరమైన కార్యక్రమంలో బింగి రవి, రమణ, పూల కాజా, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి ధరపై 'కన్నెర్ర'

(మొదటిపేజీ తరువాయి..)

మంగళవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో మహాధర్నా నిర్వహించింది. ఎర్రజెండాలు చేతపట్టి పెద్ద ఎత్తున రైతులు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. దీనిలో భాగంగా తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ క్వింటాల్ మిర్చికి రూ.25వేల మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిర్చిని వ్యాపార పంటగా కాకుండా ఆహారపంటగా గుర్తించాలని, ఖమ్మంలో మిర్చిలి బోర్డు ఏర్పాటు చేసి ధరల స్థిరీకరణకు చర్యలు చేపట్టాలని కోరారు. మార్క్‌ఫెడ్, నాఫెడ్‌ల ద్వారా రూ.25వేలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. 2023లో ఇదే మార్కెట్లో క్వింటా మిర్చి రూ.25,500 పలుకగా ఇప్పుడు కేవలం రూ.11 వేల నుంచి 13వేలకే కొనుగోలు చేస్తుండటంపై మండిపడ్డారు. రాష్ట్రంలో సుమారు ఐదు లక్షల ఎకరాల్లో మిర్చి సాగైందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1.25 లక్షల ఎకరాల్లో సాగు చేశారని, రాష్ట్రంలో ఈ ఏడాది 447 మంది రైతులు చనిపోయారని, జిల్లాలో మిర్చి కారణంగా నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నా రన్నారు. ఇంతమంది రైతులు చనిపోతున్నా మిర్చి ధరలపై రాష్ట్రప్రభుత్వం కేంద్రంతో ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నించారు. ప్రధాని మోడీకి వ్యవసాయ రంగం గురించి పట్టదని, రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు, ఖమ్మం జిల్లాలో ముగ్గురు రాష్ట్రమంత్రులు ఉండి ఏమి ఉపయోగం అని ప్రశ్నించారు.

**ధరల స్థిరీకరణకు ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి...**

వ్యాపార పంటగా చూస్తున్న మిర్చిని ఆహార పంటల జాబితాలో చేర్చాలని పోతినేని డిమాండ్ చేశారు. కారం లేకుండా కూర తినే పరిస్థితి ఉందా? అని ప్రశ్నించారు. అటు గుంటూరు




ఇటు వరంగల్ మిర్చి మార్కెట్లకు మధ్యలో ఉన్న అతి పెద్ద మార్కెట్ ఖమ్మంలో ధరల స్థిరీకరణ కోసం మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో వామపక్షాల భాగస్వామ్యంతో పనిచేసిన యూపీఏ ప్రభుత్వం మిర్చికి 10% కంటే ధర తగ్గినప్పుడు గిట్టుబాటు ధర కోసం చర్యలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అమెరికా పర్యటనలో రూ.500 కోట్ల డాలర్ల ఆయుధ హెలికాప్టర్ల కొనుగోళ్లపై ఆ దేశాధ్యక్షుడు ట్రంప్‌తో ఒప్పందం చేసుకున్న మోడీ...అమెరికా, చైనా, థాయ్‌లాండ్ తదితర దేశాలకు ఎక్కువగా ఎగుమతి అయ్యే తేజా, ఆర్మూర్ రకం మిర్చి గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. పంటలు, ఎరువులు, పురుగుమందులపై జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మిర్చి రైతులు పురుగుమందులపై రూ.50వేల పెట్టుబడి పెడితే 18శాతం జీఎస్టీ పేరుతో రూ.9వేలు పన్ను కట్టాల్సి వస్తోందని వివరించారు. పంట అమ్మకాలపైనా జీఎస్టీ వసూలు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. పంటలు, ఎరువులు, క్రిమిసంహారక మందులపై జీఎస్టీ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎరువులపై 10–30శాతం పన్నులు, డీజిల్, పెట్రోల్‌పై కమీషన్లు దండుకుంటున్న కేంద్రప్రభుత్వం మిర్చి పంట ధరను 60శాతం తగ్గించటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరమ దుర్మార్గంగా వ్యవహరించే ప్రభుత్వాలున్న తరుణంలో ఉద్యమించకపోతే రైతు సమస్యలు పరిష్కారం కావన్నారు. రైతులు పోరాటాలను నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు.

**స్పందించకపోతే మంత్రుల క్యాంప్ కార్యాలయాల ముట్టడి : నున్నా నాగేశ్వరరావు**

ఈ సీజన్‌లో ఇప్పటికీ రెండుసార్లు మిర్చి ధరల పెంపుపై ఆందోళనలు చేశాం...మిర్చి రైతులు మరణిస్తున్నారు.. ఇప్పటికీ జిల్లాలో నలుగురు ఆత్మహత్య చేసుకున్నారు.. ఇకన్నైనా స్పందించక పోతే మిర్చి రైతులతో మంత్రుల ఇళ్లు, క్యాంప్ కార్యాలయాలు ముట్టడిస్తామని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర నాయకులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు. వివిధ రకాల తెగుళ్లకు రైతు ఒక్కసారి పురుగుమందు కొడితే ఎకరానికి రూ.2వేలకు పైగా ఖర్చు వస్తుందని, అలాంటిది సీజన్‌కు 20 సార్లకు పైగా పిచికారీ చేయాల్సి వస్తోందన్నారు. పురుగుమందులపై రూ.లక్ష పెట్టుబడికి జీఎస్టీ కేంద్రానికి రూ.18వేలు చెల్లిస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేకులుగా ఉన్నాయన్నారు. ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటుకు ఎంపీ రఘురాంరెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు. మిర్చి ధర రూ.15వేలకు తగ్గకుండా చూస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మిర్చి బోర్డు ఏర్పాటుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలంగాణ రైతుసంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బంతు రాంబాబు కోరారు. సుగుంధద్రవ్యాల బోర్డు నుంచి విడదీసి మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, జిటల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, నాయకులు భూక్యా వీరభద్రం, వై.విక్రమ్, యర్రా శ్రీనివాసరావు, కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావ్, రైతుసంఘం సీనియర్ నాయకులు తాతా భాస్కర్‌రావు, కొక్కెర పుల్లయ్య, పొన్నం వెంకటేశ్వరరావు, ఆయిల్‌పామ్ రైతుసంఘం నాయకులు మహేశ్వరరెడ్డి, రైతుసంఘం నాయకులు ఎస్.నవీన్‌రెడ్డి, తాళ్లపల్లి కృష్ణ, ఊరడి సుదర్శన్‌రెడ్డి, కొమ్ము శ్రీను తదితరులు పాల్గన్నారు.

# బాధితురాలు లక్ష్మీకి న్యాయం చెయ్యాలి..

**వీర నారి మణుల. ఆశయ సాధన సమితి డిమాండ్**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

పందుల లక్ష్మికి న్యాయం చేకూర్చాలని వీరనారీమణుల ఆశయ సాధన సమితి డిమాండ్ చేసింది. మంగళవారం సమితి జిల్లా కార్యాలయంలో ఈ మేరకు సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి , సమితి జిల్లా కార్యదర్శి స్పందన డిమాండ్ చేస్తూ మాట్లాడారు. పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీలో కిరణా షాపు నడుపుకుంటున్న లక్ష్మీను పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీకే చెందిన మాజీ సర్పంచ్ కాంపాటి లలిత సోదరుడు సంగపంగా నరసింహారావు ప్రలోభ పర్చి , శ్రీశైలంలో వివాహం సైతం చేసుకొని మోసం చేశాడని ఆరోపించారు. అప్పటికే వివాహమైన ఆమెకు కుమార్తె ఒక కుమారుడు ఉన్నారని , ఈ కారణంగా లక్ష్మీ భర్త ప్రసాద్ లక్ష్మీ ను వదిలి వేశాడని తెలిపారు. జరిగిన ఘటనలతో లక్ష్మి



జీవితం చిన్న భిన్నం అయిపోయిందని , ఈ విషయంలో ఆమెకు న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు. వివాహం చేసుకోవడంతోపాటు అన్ని విధాలుగా ఆదుకుంటానని ఇల్లు కట్టిస్తానని తన రెండో భార్యగా ఏలుకుంటానని చెప్పి , ప్రలోభాపర్చి లొంగదీసుకున్న నరసింహారావు తో తన వివాహాన్ని చట్టబద్ధత కల్పించాలని కోరారు. లేనిపక్షంలో ఆమె భవిష్య జీవితం అంధకారం అవుతుందని , ఆమెతో పాటు ఆమె పిల్లల జీవితాలు కూడా దెబ్బ తింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో తగిన న్యాయం కల్పించాల్సిన బాధ్యత , బాధితు రాలిని ఆదుకోవాల్సిన నైతిక ధర్మం పెద్దలపై ఉందని పేర్కొన్నారు. బాధిత మహిళ ఆమె పిల్లల జీవితాలను , వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని , సత్వరమే తగిన న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై రఘునాథ పాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేసినట్లు ప్రకటించారు. బాధిత మహిళ లక్ష్మీ మాట్లాడుతూతనను ప్రలోభ పర్చి , వివాహం చేసుకున్న నరసింహారావు తనను భార్యగా స్వీకరించాలని , తనను పోషించాలని డిమాండ్ చేశారు. ఇదంతా మాజీ సర్పంచ్ లలిత , ఆమె భర్త రవి సైతం తెలుసు , తాను ఈ విషయం లో తనకు న్యాయం చేయాలని కోరగా వాడు నన్ను బెదిరించాలని , హత్య చేస్తామని హెచ్చరించారని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే పోలీస్ స్టేషన్ లో కేసు ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు. తనకు న్యాయం చేయని పక్షంలో అతనిపై కేసు నమోదు చేసి , శిక్షించాలని కోరారు. ఈ సమావేశంలో సమితి ఉపాధ్యక్షురాలు జ్యోతి సహాయ కార్యదర్శి త్రివేణి జిల్లా కమిటీ సభ్యులు కవిత, సరిత, విజయ, సుశీల బాయి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎంలోకి భారీ చేరికలు...

- **కార్పొరేషన్ ఎన్నికలే టార్గెట్ - నున్నా, శ్రీకాంత్, విక్రమ్**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రానున్న ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికలే లక్ష్యంగా ప్రజ సమస్యలపై మిలిటెంట్ పోరాటాలు చేసి రాబోయే నగర కార్పొరేషన్ ఎన్నికల్లో అధిక స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తామని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ప్రకటించారు. మంగళవారం ముస్తఫా నగర్ సెంటర్ లో జరిగిన సభలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీలో భారీ సంఖ్యలో చేరిన యూత్ సభ్యులకు మెడలో ఎర్ర జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొంతకాలంగా ఖమ్మం నగరంలో భూ ఆక్రమణలు, భూకబ్జాలు, అభివృద్ధి పేరుతో నాసిరకం పనులు , సామాన్య పౌరులపై దాడులు లాంటివి సంఘటనలు జరిగినప్పుడు కేవలం సీపీఎం పార్టీ నాయకులే మాత్రమే వాటికీ వ్యతిరేకంగా పోరాటాలు చేసి అక్రమ కేసులు ఎదుర్కొన్నారు అని స్పష్టం చేశారు. గత ఖమ్మం



మున్సిపల్ నాటి కాలంలో చిర్రవూరి లక్ష్మీనర్సయ్య మరియు సమీనా ఆఫ్రోజ్ మున్సిపల్ చైర్మన్ లుగా పనిచేసి నీతిగా, నిజాయితీగా పరిపాలన అందించారు అని తెలిపారు. ఖమ్మం నగరం అభివృద్ధి కోసం ఆనాడు కాలంలోనే సీపీఎం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రణాళికాబద్ధంగా అభివృద్ధికి కృషి చేశారు అని పేర్కొన్నారు. తర్వాత కాలంలో అధికారంలోకి వచ్చిన పార్టీలు అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రజలపై భారాలు వేశారని విమర్శించారు. ఖమ్మం నగరంలో ప్రజా సమస్యలపై నికరంగా, నిజాయితీగా గత కొన్ని సంవత్సరాలుగా రోజు వారి ఆందోళన చేసి పలు సమస్యలు పరిష్కారం కోసం కృషి చేసిన పార్టీ సీపీఎం పార్టీ మాత్రమే చేసింది అని వారు స్పష్టం చేశారు . రానున్న కాలంలో కూడా నగరంలో సమస్యలు పరిష్కారం కావాలంటే రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో సీపీఎం పార్టీ అభ్యర్ధులను ప్రజలు గెలుపించు కోవాల్సిన అవసరం ఉంది




అని తెలిపారు . నగరంలో జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని తెలిపారు. ప్రజల కోసం, ప్రజలే మధ్యే వుంటూ పోరాటాలు చేసే అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. నగరంలో అనేక ప్రజా సమస్యలు వున్నాయని వాటిని పరిష్కారం చేయడంలో అధికారులు విఫలం అయ్యారు అని విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించే వారికి మాత్రమే ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జబ్బర్, మీరా సాహిబ్, షేక్ బషీర్, వన్ టౌన్ కార్యదర్శి నాగులు మీరా, నాయకులు హర్షా (చింటూ) , చింతల రమేష్, కూరపాటి శ్రీను, బేగం, భాగం అజిత, పి.రవి, సత్తార్, నాగరాజు ,అంబటిపూడి సుధాకర్, వొమ్మినేని రాంబాబు, పి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన కేసీఆర్ బర్త్ డే వేడుకలు

- **మాజీ జడ్పీటీసీ పోట్ల కవిత దంపతుల ఆధ్వర్యంలో వేడుకలు**
- **పల్లెల్లో సంబరాలు చేసుకున్న ప్రజలు**

**కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి**

బీఆరెస్ పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ సూచనతో, ఖమ్మం జిల్లా బిఆరెస్ పార్టీ అధ్యక్షులు తాత మధు గారి సూచనతో, కొణిజర్ల మండల పార్టీ ఆధ్వర్యంలో, ఖమ్మం జిల్లా పార్టీ నాయకులు పోట్ల శ్రీనివాస రావు - కొణిజర్ల మండల మాజీ జెడ్పిటిసి పోట్ల కవిత ఆధ్వర్యంలో కొణిజర్ల మండలంలోని 27 గ్రామ పంచాయతీలలో గ్రామ, గ్రామనా కేసిఆర్ గారి 71వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినటువంటి కొణిజర్ల మండల పార్టీ నాయకత్వానికి, గ్రామస్థాయి నాయకులకి, సర్పంచులకి, మాజీ ఎంపీటీసిలకి, వార్డ్ మెంబర్లకి, గ్రామస్థాయి అధ్యక్ష, కార్యదర్శులకి, అనుబంధ సంఘాల వారికి, ఎస్సీ,ఎస్టీ, బీసి, మైనార్టీ సంఘాలకి, పార్టీ కార్యకర్తలకి, గ్రామాల్లో




బీఆరెస్ జెండా ఎగురవేసి కేసిఆర్ ఫోటో పెట్టి కేక్ కట్ చేసి బాణాసంచ కాల్చి మిఠాయిలు పంచి పెట్టి హర్షం వ్యక్తం చేస్తూ 10 సంవత్సరాల కేసీఆర్ పాలన గుర్తు చేసుకుంటూ కొంతమంది వృద్దులు కన్నీటి పర్యంతం అయ్యారు. ఈ సందర్భంగా ఈ యొక్క కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో విజయవంతం చేసినటువంటి ప్రతి ఒక్క కార్యకర్తకి మండల పార్టీ నాయకులందరికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. బీఆరెస్ జిల్లా పార్టీ



నాయకులు పోట్ల శ్రీనివాస రావు కొణిజర్ల మండల మాజీ జెడ్పిటీసి పోట్ల కవిత ఈ కార్యక్రమంలో పోగుల శ్రీను పాసంగలపాటి శ్రీను రవీందర్ విజయ్ మాన్సింగ్ బాగం వెంకటేశ్వరరావు చిన్న పుల్లయ్య బోడపోతల బాబు చెరుకుపల్లి రాధా అద్దంకి చిరంజీవి సయ్యద్ రహీం, మాన్సింగ్, దొడ్డపు నేని రామయ్య, నున్న రామకృష్ణ, పగడాల మధు, ఎస్కే ఖాదర్ బాబా, చల్లా మోహన్ రావు, కిలారు కిరణ్, రాయల నాగయ్య, రాయల నరసింహ, ముత్యాల నాగేశ్వరరావు, డాక్టర్ రవి, ఎస్కే సొందు, దొడ్డ సురేష్, సాయిని నరసయ్య, కావూరి సురేష్, రాంబాబు, పేరుంన్నీ వెంకటరమణ డేరంగుల బ్రహ్మం వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యరెడ్డి వర్మ సేవలు మరువలేనివి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ప్రముఖ సంఘ సంస్కర్త దళితుల చైతన్యానికి విద్యాభివృద్ధికి కృషిచేసిన మాదరి భాగ్యరెడ్డి వర్మ 86వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ మరియు దళిత నేత వరద నరసింహారావు మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ కుల వివక్ష మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడుతూ హైదరాబాద్ నిజాం కాలంలో అనేక పాఠశాలలను హాస్టల్స్ ను నడిపి వేలాదిమంది పేదలకు విద్యను అందించిన ఘనత భాగ్యరెడ్డి వరమదని కొనియాడా రు ఈ కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్టు మోటపోతుల బాబురావు మాల మహానాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ దామల్ల సత్యనారాయణ మాల మహానాడు జిల్లా



నాయకులు కరాటే వేణు పోతుల సుదర్శన్ ఎంబీసీ నాయకులు తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

## జార్ఖండ్ మాజీ మంత్రికి ఎంపీ వద్దిరాజు సత్కారం



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన మాజీ మంత్రి,బర్హీ నియోజకవర్గ శాసనసభ్యులు మనోజ్ కుమార్ యాదవ్ ను శాలువాతో సత్కరించారు. ఒక పెళ్లికి హాజరయ్యేందుకు గాను హైదరాబాద్ వచ్చిన ఆయన మంగళవారం సాయంత్రం ఎంపీ రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు తన సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్,ఆకుల రజిత్, సురేష్ యాదవ్ తదితరులతో కలిసి ఆయన్ను శాలువాతో సత్కరించారు.

## పలువురికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం మాజీ కార్పొరేటర్ మచ్చా నరేందర్ సతీమణి శోభారాణి గారు ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. బిఆర్ఎస్ నాయకుడు టేకులపల్లి పొదిల పాపారావు సతీమణి పార్వతి గారు గుండెపోటుతో ఈరోజు మరణించగా వారికి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.దసిపిఐ నాయకులు పుచ్చకాయల కృష్ణ మనవడు గీతాన్ష్ బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో మంగళవారం మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, టేకులపల్లి సొసైటీ చైర్మన్ నాగచంద్రారెడ్డి, కార్పొరేటర్లు నాగండ్ల కోటేశ్వరరావు, కూరాకుల వలరాజు, నాయకులు మోతరపు సుధాకర్, దేవభక్తిని కిషోర్, దొంగల తిరుపతి రావు, చిలకల వెంకటనర్సయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను, ప్రసాద్, శ్రీహరి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులను ఆదుకోవాలి

- ఆవుల అశోక్ డిమాండ్
- రైతులకు రుణమాఫీ చేయాలి
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఆరుగలం కష్టపడి పండించిన రైతుకు గిట్టుబాటు ధర లేక రైతుబంధు,రైతు బీమా, రుణమాఫీలు, పంట నష్ట లాంటి తదితర ప్రభుత్వ పథకాలు అందక అన్ని రకాలుగా నష్టపోతున్న కౌలు రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు రఘునాథపాలెం మండలం చింత గుర్తి గ్రామంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల నాడు కౌలు రైతుల్ని ఆదుకుంటామని హామీ ఇచ్చిందని ఇప్పటివరకు ఈ రైతాంగం గురించి ఎలాంటి ఆలోచన చేయలేదని ఆయన విమర్శించారు. మిర్చి దిగుబడి రాక రైతులు ఇబ్బంది పడుతున్నారని పండిన కాసింత పంటను మార్కెట్ కు తీసుకొస్తే సరైన ధర నిర్ణయించకుండా జెండా పాటలు నిర్వహిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం మార్కెట్ కు రైతుల తీసుకొచ్చిన పంటలను దళారీలు వ్యాపారులు సిండికేట్ గా మారి రైతన్న అన్ని రకాలుగా నష్టపెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కింటా మిర్చికి 35 వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా జెండా పాటని 12 వేలకు మించి తీసుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. రైతుల వద్ద నుంచి కమిషన్ కూడా అధికంగా దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు ఖమ్మం జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో మిర్చి సాగు చేస్తున్న నేపథ్యంలో ఈ జిల్లాకు మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని మార్క్ఫెడ్ ద్వారా అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ఆయనకు కోరారు . రెండు లక్షల రుణమాఫీ అనేక వేలాది మంది రైతులకు ఇంకా అమలు కాలేదని దీంతో వారు ఇబ్బంది పడుతున్నారని తక్షణమే రెండు లక్షల వరకు రైతులకు ఉన్న రుణాలను మాఫీ చేసేందుకు ప్రయత్నించాలని కోరారు.ఇందిరమ్మ ఇండ్లు 6 పథకాల అంశాలపై రీ సర్వే నిర్వహించి ఇందిరమ్మ కమిటీల ప్రమేయాన్ని లేకుండా నిజమైన అర్హులకు ఈ పథకాల అందించేందుకు ప్రయత్నం చేయాలని కోరారు ఈ సమావేశంలో పిఓడబ్లు జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి మాస్ లైన్ మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్, రైతు సంఘం నాయకులు ధరావత్ లక్ష్మణ్ పాప రావు బాబు నరసయ్య శంకర్ దేవల రామారావు సూర్యనారాయణ నాగేశ్వరరావు సత్యం లాలయ్య ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ వైద్యులను ఆదుకోవాలి...

- గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు
- రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన గ్రామీణ వైద్యులు





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆర్ఎంపి పిఎంపీలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించారు ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున గ్రామీణ వైద్యులు తరలివచ్చారు ఈ సందర్భంగా మంగళవారం గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి పిట్టల నాగేశ్వరావు, అనంతారపు వెంకటాచారి ఆధ్వర్యంలో ప్రభుత్వానికి పలు అంశాలపై విన్నవించారు. ప్రధానంగా ఖమ్మం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... రాష్ట్రములో ఉన్న ఆర్ ఎం పీ, పీఎంపీ ల సంఘాల సమ్మేళనంతో ప్రతి గ్రామీణ, పట్టణ వైద్యునికి ప్రభుత్వం పరంగా తగిన గుర్తింపు ఇవ్వాలని, వెంటనే ఆగిపోయిన పారామెడికల్ ట్రైనింగ్ ఇచ్చి మన పరిధిలో, కావాలిపైడ్ డాక్టర్ల సలహాలు, సూచనలతో ప్రథమ చికిత్స చేయుటకు వీలు కల్పించాలని మనపై దాడులు, కేసులు పెట్టి మమ్మల్ని వేధించొద్దని డిమాండ్ చేశారు. గ్రామీణ వైద్యులకు తగిన గుర్తింపు ఇచ్చి ఆదుకోవాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం తరపున డిమాండ్ చేశారు. ఈ మహాసభను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పిట్టల నాగేశ్వరరావు, అనంతారపు వెంకటాచారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల సంక్షేమానికి ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయ సహకారానికి సంబంధించి పలు డిమాండ్లను ఖరారు చేస్తూ ఏకగ్రీవంగా ఆమోదించారు.

# క్రికెట్‌లో ప్రతిభను చూపండి..

- తుంబూరు దయాకర్ రెడ్డి, డాక్టర్ పరుచూరి వెంకటేశ్వరరావు
- అతిథులకు స్వాగతం పలికిన నిర్వాహకులు







**ఖమ్మం స్పోర్ట్స్, కెరటం న్యూస్ ప్రతినిధి**

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర సౌష్టవానికి ఉపయోగ పడతాయని, ఆయా విభాగ క్రీడా స్థాయి గుర్తి%శీ%పు ధ్రువపత్రాలు సర్కారీ కొలువులకు కొలమానం అవుతాయని మంత్రి పొంగులేటి కార్యాలయ ఇంఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు.. మంగళవారం ఖమ్మం సర్ధార్ పటేల్ స్టేడియంలో రాజీవ్ గాంధీ మెమోరియల్ 17 వ ట్రోఫీ టోర్నమెంట్ ను దయాకర్ రెడ్డి, ప్రముఖ వైద్యులు పరుచూరి వెంకటేశ్వరరావు, డివై ఎస్ వో. సునీల్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడా అభివృద్ధికోసం తమ ప్రభుత్వం పాటు పడుతుందని అన్నారు. అనంతరం ప్రముఖ వైద్యులు డాక్టర్ పరుచూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. యువత క్రీడల్లో రాణిస్తూ వారి తల్లిదండ్రులకు తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని, క్రీడల్లో గాయాలు కాకుండా జాగ్రత్తలు పాటిస్తూ క్రీడాస్ఫూర్తితో ఆడాలని ఆయన ఆకాంక్షించారు. ఉదయం జరిగిన మ్యాచ్ లలో భాగంగా ముదిగొండ, ఏన్కూరు జట్ల మ్యాచ్ ను ప్రముఖ వైద్యులు డాక్టర్ పరుచూరి ప్రారంభించగా, మధ్యాహ్నం జరిగిన మ్యాచ్ తల్లాడ, జూలూరుపాడు జట్ల మ్యాచ్ ను తుంబూరు దయాకర్ రెడ్డి ప్రారంభించారు. తొలుత ముఖ్యఅతిథులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మహమ్మద్ మతీన్, జర్నలిస్ట్ జానిపాషా, సీనియర్ క్రీడాకారిణి అంజలిలు, జూనియర్ అసిస్టెంట్ నాగమణి, పుష్పగుచ్ఛ%శీ% అందజేసి స్వాగతం పలికారు. గెలుపొందిన విజేతలకు రూలింగ్ ట్రోఫీని బాబురావు జ్ఞాపకార్థంగా బహుమతులు అందజేయ బడుతుందని మతీన్ పేర్కొన్నారు..

తెల%శీ%గాణ జిల్లాల క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో జరిగే టోర్నమెంట్ కు నిర్వాహకులు మహమ్మద్ మతీన్, ను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈమేరకు నిర్వాహకులు మతీన్ ముఖ్య అతిథులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈకార్యక్రమంలో క్రీడాకారులు సురేష్, సిద్ధు, నాగేశ్వరరావు, క్రిస్త ఫర్, గౌస్, యువ ఏంపైర్లు తదితరులు పాల్గొన్నారు..

**క్రీడా పోటీల వివరాలు..**

**ఏన్కూరు పై ముదిగొండ గెలుపు..**

టాస్ గెలిచిన ఏన్కూరు టీమ్ బౌలింగ్ ఎంచుకోగా.. ముదిగొండ బ్యాట్ మన్ లు 15 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 120 పరుగులు చేశారు. బెస్ట్ బ్యాట్స్మన్ గా నిలిచిన పవన్ 43 బంతుల్లో 5 ఫోర్లు 2 సిక్సర్లతో 68 పురుగులు చేశారు. ఏన్కూరు బౌలర్ 3 ఓవర్లలో 7 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీసుకున్నారు.

**జూలూరుపాడుపై తల్లాడ గెలుపు**

టాస్ గెలిచిన తల్లాడ టీమ్ మొదట బ్యాటింగ్ చేసి 16 ఓవర్లలో 121 పరుగులు చేశారు.. తరువాత బ్యాటింగ్ చేసిన జూలూరుపాడు టీమ్ 16 ఓవర్లలో 100 పరుగులు చేసి ఓటమిని పాలయ్యారు.



**81 బంతుల్లో 136 పరుగుల ధీరుడు**

కల్లూరు టిం ఖమ్మం రూరల్ జట్లు తలపడగా కల్లూరు టిం లో క్రీడాకారుడు %ాఖ% జానిమియా (బబ్లూ) మొదటి మ్యాచ్ లో 81 బంతులలో 136 పరుగులు చేసి మ్యాచ్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# నగరం నడిబొడ్డున అనుమతి లేని హాస్పిటల్

- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న డిఎంహెచ్ఓ, డిప్యూటీ డీఎంహెచ్ఓ
- అనుమతి లేకుండా హాస్పిటల్ నిర్వహణ
- అధికారులు దాడితో విషయం గుట్టు రట్టు
- అధికారుల రాకతో తప్పించుకున్న వైద్యుడు
- హాస్పిటల్‌ను సీజ్ చేసిన అధికారులు





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

అనుమతులు లేని ఆసుపత్రుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎన్నిసార్లు హెచ్చరించినా... వైద్యం పేరుతో డబ్బులు దండుకుంటున్న నకిలీ వైద్యుల బాగోతం బయటపడుతూనే ఉంది. ఇటీవల ఖమ్మం నగరంలో అనుమతులు లేని ఆసుపత్రుల పేరుతో నగరం నడిబొడ్డున యదేచ్ఛగా అబార్షన్ లు చేస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వివిధ ఆసుపత్రులపై జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డిఎంహెచ్ఓ, మరియు డిప్యూటీ డిఎంహెచ్ఓ దాడి చేసి పలు ఆసుపత్రులు సీజ్ చేసిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా కొన్నింట్లో అక్రమంగా అబార్షన్ లు చేస్తున్నారని అధికారులు గుర్తించి సీజ్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా ఖమ్మం నగరంలో ఎలాంటి అనుమతులు లేకుండా అధికారుల కళ్ళ ఎదుటే నిర్వహిస్తున్న ఓ ఆసుపత్రిని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డిఎంహెచ్ఓ డాక్టర్ కళావతి బాయి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ బి. సైదులు దాడి చేసి సదరు హాస్పిటల్ సీజ్ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... స్థానిక కమాన్ బజార్ లో పెయిన్ రిలీఫ్ అక్యూపంచర్ ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి ఆకస్మికంగా తనిఖీ చేసి, రిజిస్ట్రేషన్ లేకుండా ఎలా ప్రాక్టీస్ చేస్తారని ప్రశ్నించారు. కాగా ఆ సమయంలో డాక్టర్ గా చెప్పబడుచున్న పి. విజయభాస్కర్ లేడు. అతనికి సంబంధించి అర్హతలు లేవని గుర్తించి వెంటనే సీజ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. తగిన అర్హతలు లేకుండా వైద్యం చేయటం నేరమని, అర్హత ఉంటే ఆలోపతిక్ చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించాకొని ప్రాక్టీస్ చేయాలని చెప్పారు. రిజిస్ట్రేషన్ లేకుండా ప్రాక్టీస్ చేస్తే చట్ట పరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం ఎచ్ ఓ డాక్టర్ సైదులు, పీఓ డాక్టర్ చందునాయక్, డెమో సాంబశివరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపు సందర్శించిన డీఎంహెచ్ఓ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

జిల్లా ఆసుపత్రిలో జరుగుచున్న విద్యార్థులకు కంటి పరీక్షలు జరుపుతున్న ప్రత్యేక వైద్య శిభిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ బి కళావతి బాయి సందర్శించి కంటి పరీక్షల తీరును పరిశీలించి వైద్యులతో చర్చించారు. జిల్లాలో ఆర్ బి ఎస్ కె టీమ్ లో అప్తాలమిక్ ఆఫీసర్లు రెండు విడతలుగా అన్ని స్కూల్ లో విద్యార్థులకు స్క్రీనింగ్ చేసి దాదాపు 3500 మందికి కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారికి కంటి వైద్యులచే స్క్రీనింగ్ జరిపి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు పంపిణి చేస్తామని ఆమె చెప్పారు. ఆపరేషన్ అవసరం అనుకుంటే హైదరాబాద్ పంపి వారికి తగిన చికిత్సలు అందిస్తామని చెప్పారు. పిల్లలకు పగడబందీగా వైద్యులు కంటి పరీక్షలు జరిపి వారి కంటి సమస్యలను గుర్తించాలని, తద్వారా వారికి కంటి సమస్యలు చేసి వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డాక్టర్ చందునాయక్, డెమో సాంబశివరెడ్డి, కంటి వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా మార్ట్ ప్రత్యేకత చాటాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- సుస్థిర జీవనోపాధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలి
- సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మహిళా మార్ట్ ప్రత్యేకత చాటి చెప్పే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, సీక్వెల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పా టు చేయు భవనాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పరిశీలించి చేయవలసిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళా మార్ట్ ముందు పార్కింగ్ ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలనీ, స్లైడింగ్ గేట్ ఏర్పాటుచేయాలని, మహిళా మార్ట్ కు ఆకర్షణీయంగా పెయింటింగ్ వేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొదటిసారిగా మహిళల చేత రిటైల్స్ స్పేస్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళా మార్ట్ విజయవంతం గా లాంచ్ అయిన తర్వాత ఖమ్మం నగరంలో మరి కొన్ని ఏర్పాటు చేసేం దుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, సంబం ధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మిర్చిబోర్డు ఏర్పాటు చేయాలి

- నాఫెడ్ ద్వారా క్వింటా రూ.25 వేలు చొప్పున మిర్చికొనుగోలుచేయాలి
- బాగం హేమంతరావు
- ధర తగ్గింపుకు పాలకులదే బాధ్యత
- రైతు సంఘం, సి.పి.ఐ ఆధ్వర్యంలో మిర్చిమార్కెట్లో ఆందోళన





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పడిపోతున్న మిర్చిధరలను దృష్టిలో ఉంచుకొని తక్షణం మిర్చిబోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారుర. గత ఏడాదితో పోల్చినప్పుడు ఈ ఏడాది సగానికి పడిపోయాని, పెట్టుబడులు గత ఏడాదికంటే రెంటింపయ్యాయని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, భారత కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఆందోళన నిర్వహించారు. మిర్చికొనుగోళ్లను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. మిర్చిమార్కెట్ను ముట్టడి ంచే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. రైతులకు పోలీసులకుమధ్య స్వల్పతోపులాట జరిగింది. పెద్ద సంఖ్యలో రైతులు హాజరుకావడం తో విధిలేక పోలీసులు మార్కెట్లోకి అనుమతిం చారు. రైతు సంఘం, సి.పి.ఐ నాయకులు రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వ్యవసా య మార్కెట్ చైర్మెన్ యరగర్ల హన్మంతరావు ఆందోళన కారుల దగ్గరకు వచ్చి అధికారులు, వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేస్తామని ధర పెంపుకు సంబంధించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతుల నుద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ మిర్చిబోర్డు ఏర్పాటుతోనే మిర్చి ధరలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రతస్తుతం రోజురోజుకు మిర్చిధర పడిపోతుందని నాఫెడ్ను రంగంలోకి దించి మిర్చిని క్వింటా ఒక్కంటికి రూ.25 చొప్పున కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మిర్చి ధర తగ్గింపుకు సంబంధించి పాలకులే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. పెట్టుబడి ఆధారంగా మద్దతు ధరను నిర్ణయించాలని అనేక సంవత్సరాలుగా ఆందోళనలు జరుతున్నప్పటికీ పాలకులు స్పందించడం లేదన్నారు. కేంద్రప్రభుత్వం వ్యవసాయరంగం పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నదని, రైతుల సంక్షేమాన్ని పూర్తిగా మరచిపోయిందని హేమంతరావు ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని కూడా కార్పోరేట్లకు అప్పగించాలని కేంద్రం కుట్ర చేస్తుందన్నారు. నూటికి 60శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరకపోతుంటే పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. వ్యవసాయ ఉత్పత్తి ధరలను స్థిరీకరించి సాగుకు గిట్టుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మిర్చి ధర తగ్గింపు విషయంలో వ్యాపారులు, అధికారులు సిండికేట్గా మారుతున్నారని ఆయన తెలిపారు. మిర్చిధర తగ్గింపు పైచర్యలు తీసుకొని పక్షం మార్కెట్లో వ్యాపార లావాదేవీలను స్తంబింప చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలాన, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, సి.పి.ఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, జిల్లా కార్యవర్గసభ్యులు శింగునర్సింహారావు, పోటు కళావతి, మిడికంటి చిన్న వెంకటరెడ్డి, రావి శివరామకృష్ణ, జాగర్ల మూడి రంజిత్, ఏపూరి రవీంద్రబాబు, మంద డపు రాణి రైతు సంఘాల నాయకులు పుచ్చ కాయల సుధాకర్, బానోత్ రామ్కోటి, నూనె శశిధర్, బాగం ప్రసాద్, కూచిపుడి రవి, తుల్లూరి ప్రసాద్, ఇటికాల రామకృష్ణ, యడ్లపల్లి శంకరయ్య, పొద్దుటూరి వెంకటరెడ్డి పాల్గొన్నారు.